ఈనాడు
epaper.eenadu.net



ఎన్వీఎస్ రెడ్డి



సర్ఫరాజ్ అహ్మద్

# ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి

- మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్
- పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ఎండీగా కొనసాగుతున్న ఎన్వీఎస్ రెడ్డి... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(పట్టణ రవాణా శాఖ)గా నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగుతారు. ఎన్వీఎస్ రెడ్డి స్థానంలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు మెట్రో రైలు ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ కె.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల డైరెక్టర్‌గా శ్రుతి ఓజాను నియమించారు. ఇంటర్మీడియేట్ విద్య సంచాలకుడు కృష్ణ ఆదిత్యకు సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ కోటా శ్రీవత్సకు హెచ్ఎండీఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. ...మిగతా 2లో

Date : 17/09/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వీరుకాకుండా ఇతర కేడర్‌లకు చెందిన పలువురు అధికారులకు స్థానచలనం కల్పించారు. సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్ ఎం.రాజిరెడ్డిని హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా, ఆదిలాబాద్ జడ్పీ సీఈవో జి.జితేందర్‌రెడ్డిని టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా, కరీంనగర్ హౌసింగ్ పీడీ రాజేశ్వర్‌ను ఆదిలాబాద్ అదనపు కలెక్టర్‌గా, స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌లు ఆర్.ఉపేందర్‌రెడ్డి, టి.వెంకన్నను హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్‌లుగా నియమించారు.

Date : 17/09/2025 EditionName : GREATER HYDERABAD PageNo :